


# ఒంటరి గీత బొమ్మ

దీపావళి కథల పోటీలో బహుమతి పొందిన కథ

నేనేం మహా తెలివైనవాణ్ణి కాదు. గొప్ప అందగాణ్ణీ కాదు. ఇకపోతే మూలుగుతున్నంత డబ్బున్నవాణ్ణీ కాదు. క్లాసులో మరీ వెనకబడకుండా వుండటానికీ, అలాగని మరీ ముందుగా కూర్చుని అమ్మాయిల కళ్ళబడకుండానూ, లెక్చరర్ల పాల బడకుండా వుండటానికీ అన్నట్టు ముచ్చటగా మూడో బెంచీ మీద కూర్చుంటూ వుంటాను.

రూ. 600 లు
బహుమతి పొందిన కథ

అంతేగాకుండా మరీపాఠాల పిచ్చిగాణ్ణి కాకుండా అప్పుడప్పుడు కాస్త గాలి పీల్చుకుంటూ వుండటానికని కిటికీ ప్రక్కనే ఉన్న మూడో బెంచీ చివరిసీటులో కూర్చుంటూ వుంటాను.

ఇకపోతే మా క్లాసులో ఎవరికీ లేని మాంచి అందమైన పేరు నాకుంది. లెక్చరరు హాజరు పిలుస్తూ ఒక్క గడియసేపు నా పేరుదగ్గరఆగడమూ, హాజరుపలికిన నన్ను మరోసారి ఎగాదిగా చూడటమూ, అతనితోపాటు ఒక క్షణం క్లాసంతా నా మీద వాలడమూ నాకెంతో సంతోషాన్ని కలిగిస్తూ వుంటుంది. అందుకు నేనెంతో గర్విస్తూ వుంటాను కూడాను. నాకు 'భారవి' అన్న పేరు పెట్టి నాకిప్పుడింత సంతోషానికీ, మరింత సంతృప్తికీ కారణభూతులయిన మా అమ్మా నాన్నలను తల్చుకుంటూ వుంటాను.

అయితే లెక్చరరు ఏదో ప్రశ్న వేసినపుడు నేను సమాధానం చెప్పలేకపోతే 'పేరు గొప్ప ఊరు దిబ్బ' అంటూ ఈసడించినపుడు ఇంత సంతోషమూ నేలపాలయిపోతూ వుంటుంది. ఏ కాలేజ్ ఫంక్షన్ జరిగినపుడో ఫేషన్ పెరేడ్‌లో నేను వేసుకునే బట్టలూ అవీ నా ఆర్థిక స్థితి చాటుతుంటే 'ఇంటి పేరు కస్తూరివారూ...' అంటూ సాగదీసే అమ్మాయిల నవ్వులు చెవులబడినపుడు ఇంత గర్వమూ గంగపాలయిపోతూ వుంటుంది. ఆ ఫంక్షనలోనే నేను రాసిన కవిత్వం చదవబోతూంటే 'కంపు... కంపు గబ్బిలాల కంపూ...' అంటూ మా క్లాస్‌మేట్స్ వేసే కేకలకి వెన్నెలలాటి నా ప్రతిభంతా అడవిపాలయిపోతూ వుంటుంది.

అయితే నా గ్రహచారం బాగుండి... అయితే నా రోజులు క్రిందట...

నా పెర్మనెంటు సీట్లో నేను కూర్చుంటూ పుస్తకాలు డెస్క్‌లో పెట్టబోతే ఉండగా చుట్టిన కాగితం పుస్తకాలని లోపలికి రానివ్వనంది! ఏమిటి వీ ఆగడం హన్నా అంటూ ఆ ఉండని తీసి విప్పి సాపు చేసేను. చేసి చూద్దును కదా కాగితం నిండా నా పేర్నే! ఎన్ని పేర్లో! కాగితంమీద ఎక్కడ చూసినా భారవి... భారవి... భారవి... చెప్పొద్దూ మాచెడ్డ సరదావేసింది. కాని సరదాగావున్న కుర్రాళ్లని చూస్తే లెక్చరర్లు మా చెడ్డ మండిపోతారు. మరంచేత బలవంతంగా పాఠం వినాల్సి వచ్చింది.

క్లాసయిన దగ్గర నుండి ఆ కాగితం... కాగితం నిండా ఉన్న నా పేర్లూ... వాటి వెనక నున్న అజ్ఞాతవ్యక్తి వీటిమీదనే నా



## అప్పు లభించును

రు. 20,000 లు అంతకు మించి, సరసమైన వడ్డీ మరియు సులభ వాయిదాలపై భవనములు, భూములు, షాపులు, పారిశ్రామిక యూనిట్లు, మిల్లులు థియేటర్లు, ప్రయివేటు లిమిటెడ్, పబ్లిక్ లిమిటెడ్ కంపెనీలు, ఓనర్‌షిప్ ఫ్లాటుల హామీలపై లభించును. వ్రాయండి లేదా నేరుగా సంప్రదించండి.

**SUPREME CORPORATION (Bankers)**
F. 15, 'EVEREST 7th Floor, Near Famous Cine Laboratory
Tardeo Road, BOMBAY 400034, Phone : 385126.



**బాధారహిత ప్రకృతిసిద్ధమైన ఆరోగ్యము మీదే!**
**స్త్రీల బాధలు ప్రత్యేకమైనవి**

**లోధ్ర**

75 సంవత్సరములకు పైగా సుఖజీవనమునకు లోధ్ర టానిక్‌ను వాడిన స్త్రీలు ఎందరో!

ఉచిత వైద్య సలహాకు ఈ క్రింద పేర్కొనబడిన విలాసమునకు ఈ కూపన్‌ను పూర్తిచేసి మీ జాబుతో పంపండి.

పేరు, ______
విలాసము: ______
______ PIN ______




**కేసరి కుటీరం (ప్రైవేట్) లిమిటెడ్** రాయపేట, మద్రాసు-14.
ఏజంట్లు: శీతారామ జనరల్ స్టోర్స్ ఏజన్సీస్ విజయవాడ — సికింద్రాబాద్.



ఆంధ్రప్రదేశ్‌లో గ్రామ పంచాయితీ ఎన్నికలు

# ఓటర్ల జాబితా తయారు

ఆంధ్రప్రదేశ్‌లో తొలిసారిగా గ్రామ పంచాయితీలకు ఓటర్ల జాబితా తయారు చేయబడుతూంది.

1978 జనవరి 1వ తేదీనాటికి 18 సంవత్సరాలు పూర్తిచేసినవారు ఈ ఓటర్ల జాబితాలో పేరు నమోదు చేసుకోడానికి అర్హులు.

1978 అక్టోబరు 8వ తేదీనుండి నవంబరు 7వ తేదీ లోపల ఎన్యూమరేటర్లు ఇంటింటికీ వస్తారు.

వెంటనే మీ పేరు నమోదు చేసుకోండి.


## ఒంటిగీత బొమ్మ

ఆలోచనలన్నీ. ఎవరు రాసివుంటారు? ఎందుకు రాసివుంటారు? ఆ కాగితం అక్కడికెలా వచ్చివుంటుంది? ఇలా ప్రశ్నల మీద ప్రశ్నలు నామీద దాడి చేసేయి.

అప్పటి నుండి నా పేర మీదనే కాకుండా; నా పేరన్నిసార్లు రాసిన ఆ అజ్ఞాత వ్యక్తి మీద కూడా నాకు విపరీతమైన అభిమానం పెరిగింది. నా పేరు ఆ తావు కాగితమ్మీద రాసిన వ్యక్తి ఖచ్చితంగా అమ్మాయే అయి వుంటుందని అనుకోవడంలో అంతులేని తృప్తి. ఒకవేళ నన్ను అలరి చెయ్యడానికి ఏ అబ్బాయో రాసివుండ కూడదా అన్న అనుమానంలో భరించలేనంత అవమానమూ కలిగేది. అవమానాన్ని భరించలేకపోవడం వల్ల తృప్తినే ఆహ్వానించేను. పైగా రీసెస్ టైమ్‌లో నా క్లాస్ రూమ్‌లోనే ఆడపిల్లలందరూ చేరుతూంటారన్న నిజం కూడా స్ఫురించడంతో నాకు ఎంతో తృప్తి కలిగింది.

ఆ మర్నాడు క్లాసులో కూర్చుంటూనే ఆడపిల్లలందర్నీ పరీక్షగా చూసేను. 'ఛఛ ఆడపిల్లలందరూ ఫుస కాల పరుగులే మరీ చదువుమీద అంత శ్రద్ధ దేనికో! అసలు వీళ్ళనుండే కాలేజీలు సగం పాడయిపోతున్నాయి. ఆ అమ్మాయిని చూసి బుద్ధి తెచ్చుకోరాదూ అంటూ అమ్మమ్మల దగ్గర నుండి కాలేజీ అయ్యవారివరకూ అబ్బాయిలు చివాట్లు తినడానికి అమ్మాయిలే కారణం' అంటూ విసుక్కోబోయేను.

అంతలో నా కళ్ళు తళుక్కుమన్నాయి. పుస్తకంలోకీ, లెక్చరరు మీదికీ చూపులు సారిస్తూనే ఓ ప్రక్కగంటి చూపును నావైపు విసురుతున్న రేవతిని చూసి నా కళ్ళు తళుక్కుమన్నాయి.

రేవతి మరీ అందగత్తె కాదు. కాని ముఖంలో వెలిగే కాంతితో అందర్నీ ఆకట్టుకోగలదు. నాలాగే పెద్దగా డబ్బున్న వాళ్ళమ్మాయీ కాదు. ఓమాదిరి మధ్య తరగతి కుటుంబానికి చెందిన అమ్మాయి. గొప్ప తెలివితేటలూ లేవు. మా క్లాసులో సుమారు కన్నా పైమెట్టులోనే మార్కులు తెచ్చుకుంటుంది.

అయితే రేవతికి మంచి గొంతు వుంది. ఆ గొంతులో తేనెను ముదురు పాకంతో

ముద్దు కట్టించి తీగలు సాగదీసినట్టుగా మధురంగా పాటలు పాడుతుంది. దానికి తోడు ఏవరైనా కవితలు రాస్తే దానికి స్వరంగా బాణీలుకట్టి— ఆ బాణీలు గొప్పగా ఉండకపోవచ్చుసుగాని— కాలేజి ఫంక్షన్లలో పాడే ఉత్సాహం వుంది రేవతికి.

రేవతిమీద ఇన్ని ఆలోచనలు సాగేయికాని రేవతే నా పేరు రామకోటి రాసినట్టు రాసి కాగితం వుండచుట్టి నాసీటలో వుంచిం దనుకోవడానికి నాకు ధైర్యం చాల్లేదు. అలా అనుకోవడానికి, ధైర్యం చాలకపోవ డానికి మరో కారణం కూడా వుంది. ఆ రోజు నేను పరిశీలించబోయేటప్పటికి రేవతి యధాలాపంగా చూసిందేమో. అంతమాత్రం చేత ఆ అమ్మాయిచుట్టూ ఆలోచనల నల్లు కోవడం సబబు కాకపోయినా నా కానందం కలిగించింది.

ఆ రోజు సాయంత్రమే కాలేజీ వదిలేక నేను బయటికి వచ్చి ఒక్కణ్ణీ ఇంటిదారి పట్టేను. వెనకనుండి "భారతిగారూ... భారతిగారూ..." అంటూ సన్నని తీయని గొంతు విన్పించింది. రేవతిమీది ఆలోచనల్లో ఉండడంచేత రేవతేనేమో అనుకుని గుండె ఝల్లుమంది.

వెనక్కి తిరిగి చూద్దును !

మాకాలేజిలోనే చదువుతున్నఅమ్మాయి. కాలేజి ఫంక్షన్లలో రేవతితో పాటు రేవతి

# ఒంటిగీత బొమ్మ

లాగానే చక్కని పాటలు పాడే అమ్మాయిగా గుర్తుంది నాకు.

దగ్గరగా వస్తూ "పదండి...నడుస్తూ మాటాడుదాం..." అంది అనుకోని చనువుకి ఏదురు చూడని సంభాషణకి బిక్కపోయేను. పిచ్చిదాన్లాగానో, దయ్యంలాగానో నెత్తిమీది జుట్టంతా రేగదీసుకుని . నుదుటిమీద ముంగురులుగా ప్రదర్శించాలన్నట్టుగా ఉన్న ఆమె ముఖం ఎందుకో అసహ్యకరంగా వుంది. ఆ అమ్మాయి అందంగా, నాజూగ్గానే వున్నా ముఖంమీద పడుతున్న ఆ జుత్తుతో నా పక్కగా నడుస్తూ వుంటే మాచెడ్డ ఎలర్జీగా వుంది నాకు.

నా పక్కనే నడుస్తూ... "బహుశా నే నెవరో మీకు తెలియదనుకుంటాను. నా పేరు భారతి. సెకండియర్ చదువుతున్నాను. మీ రెవరో నాకూ తెలియకపోను. కాని మొన్నటి కాలేజి ఇనాగ్యురల్ ఫంక్షన్లో మీరో కవిత చదివేరు. నిజానికి కొంత వినిపించలేదనుకోండి. అయినా మీ కవితా ధోరణి నచ్చింది. ఆ ఫంక్షన్లోనే కొన్ని లలితగీతాలు పాడిన వ్యక్తిగా... మీరు కొంచెం కష్టపడితే నన్ను గుర్తుపెట్టుకోగలరు" అంది.

మాటల్లో కూడా శోకును వ్యక్తం చేస్తున్నట్టుగా నాకు అన్పించింది. అయినా

"అవునండి...! మీరు జ్ఞాపకం వున్నారు. మీది చాలా చక్కని గొంతు" అని నన్నూ పొగడినందువల్లనేమో నేనూ పొగడవలసి వచ్చింది.

"ఇంతకీ మిమ్మల్ని పిలిచిన కారణం— కొంచెం సాయం చేయాలి."

"నేనా !" అంటూ గతుక్కుమని... "నేనుగాని మీతో కలిసి పాడితే జనం ఊరుకోరు..." అన్నాను హాస్యంగా.

పకపక నవ్వేసింది భారతి. చక్కగానే నవ్వినా ఎందుకో నాకు నచ్చలేదు.

"ఛ... ఊరుకోండి— అయినా మీ గొంతుకాదు నాక్కావలసింది. మీ మనసు గొంతు..." అంటూ నాకళ్లలోకి చూసింది.

నా గాభరాను తమాయించుకున్నాను.


"ఐ మీన్... మీరో చక్కని పాటను రాసివ్వాలి నాకు. దానికి నా బాణీ కట్టి స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా జరిగే పాటల పోటీలో పాల్గొందామనుకుంటు న్నాను" అంది.

"పాటలపోటీ అంటున్నారు గాబట్టి ప్రముఖుల పాటలేవైనా సేకరించి పాడితే ఇంప్రెసివ్‌గా ఉంటుంది. పైగా పోటీకని మరం వేసుక్కూచుని రాస్తే ఆ పాట ఛండాలంగా వచ్చే ప్రమాదం వుంది కూడాను..." సిన్సియర్‌గా నే నా అభిప్రాయం చెప్పినా ఆ అమ్మాయికి నా అయిష్టతను వ్యక్తం చేసేనేమో !

"అలాగనకండి... మరో విషయంకూడా మీ ముందు చెప్పేస్తున్నాను. మీ క్లాస్‌మేటు రేవతిలేదూ. ఆ అమ్మాయి ఏదో స్వయంగా పాటరాసి బాణీకట్టి పాడబోతోంది. ఈసారి కూడా ఆ అమ్మాయే నెగ్గుతుందని అందరూ అంటున్నారు! రేవతిమీద నెగ్గే అవకాశం మీరే నా కివ్వాలి. ఈపాటిసాయం నాకు చెయ్యరూ..." అంటూ దీనంగా చూసింది భారతి.

ఓసి దుర్మార్గురాలా! నీ వ్యక్తిత్వం కూడా ఇంత దారుణంగా ఉందా! అనుకున్నాను.

అయినా నేను సంకట స్థితిలో పడి పోయేననే చెప్పాలి. నేనుగా కవిత చదివితే గబ్బిలాలకంపే కొడుతుంది. అమ్మాయి ద్వారా పాడించితే శ్రోతలు మెచ్చుకుంటారు. అంచేత ఆ అమ్మాయి అడుగుతున్నందుకు



# ఒంటిగీత బొమ్మ

రాయాలని వుంది. నా మనసులోని అమ్మాయికి పోటీ వస్తున్నందుకు రాయక పోవాలనీ వుంది.

అప్పటికి "సరే" అన్నాను. కాని అప్పటికి భారతి నన్ను వదల్లేదు జిడ్డి మరకలా.

"నాల్రోజులు పోయాక మీకు కనిపిస్తాను. అప్పటికి మీ పాట నాకు అందజేస్తారు కదూ" అంది.

"ఊఁ" అన్నాను.

"సెలవ్..." అంటూ వెళ్లిపోయింది భారతి. హమ్మయ్య అని నిట్టూర్చేను. కాని మనసులో కూర్చున్న అమ్మాయితో గడుసుగా "కాస్త జరుగూ..." అంటూ కూర్చున్నట్టు అనిపించింది.

రేవతి దృష్టితో సడాలంటే వ్యక్తి నుండి కవిగా విడగాలంటే రేవతి మీదికి పోటీ రావాలి. నేను పాడలేను. పాడించ గలను. భారతిని ఈ విషయంలో ఉపయో గించుకోక తప్పదు.

ఎలాగైతేనేం ఒక పాట రాసేను. అది భారతికివ్వనూ ఇచ్చేను. ఆ పాట ఇచ్చిన రోజున అది చదువుతూ మధ్య మధ్య మెచ్చికోలుగా చూపులొహాటి! అమ్మ బాబోయ్ చచ్చినా మర్చిపోలేనట్టున్నాయ్.

అంతా చదివి చివరగా "అందుకే మిరన్నా, మీ కవితలన్నా నేనంతగా అభిమానిస్తాను." అంటూ సెలవు తీసుకు వెళ్లిపోయింది. 'ఎందుకో' నేనెంత తల కొట్టుకున్నా నా కర్థం కాలేదు.

స్వాతంత్ర్య దినోత్సవం నాడు కాలేజీలో జరిగిన ఫంక్షన్‌తో కాస్త అర్థం అయినట్టని కన్పించింది. సాధారణంగా ఎప్పుడూ ఫంక్షన్ జరిగే గ్రౌండులో అన్ని క్లాసు రూముల్లోని బెంచీలు తెచ్చివేస్తారు.

ఆరోజు ...

స్టేజిమీద భారతి నేను రాసిన పాటని స్వంత బాణీతో తియ్యని గొంతెత్తి పాడు తోంది. అందులో మునిగిపోయి వున్నాను.

ఫెడీమని వీపుమీద ఒక్కచరుపు చరిచి పలకరించేడు మా ఫ్రెండు... "అవున్రా... నీ పేరు ఎంత బాగుంటే మాత్రం బెంచీలు ఖరాబు చేసెయ్యడమేనేంట్రా" అంటూ.

"నేనా" అని మాత్రం అనగలిగేను తేరుకుని.

"కాదు నేన్రా" అంటూ వెటకారంగా అని, నా జబ్బ పట్టుకుని చివరి వరసలో ఓ బెంచీ దగ్గరికి లాక్కెళ్లేడు. "ఏమిట్రా ఇది ?" అంటూ.

బ్లేడుతో చెక్కిన నా పేరు ఆ బెంచీ డెస్కుమీద ముచ్చటగా కనిపిస్తూంది. ఆశ్చర్యపోయేను. సరదా పడ్డాను. శ్రీనా యని నా పేరు చూసి నేనాశ్చర్య పోయేను. అజ్ఞాత వ్యక్తి మళ్లీ ఈ విధంగా బెంచీడెస్కు మీద రాసినందుకు సరదాపడ్డాను. పేరంతా నీట్‌గా కనిపిస్తోందిగాని చివరి అక్షరం దగ్గర... బ్లేడుగాని అల్లరి పెట్టిందేమో మరి... గజిబిజిగా వుంది.

ఆ బెంచీమీదనే కూర్చుని ఎంతో ప్రీతితో ఒక్కో అక్షరం తడుముకున్నాను. చివరి అక్షరం దగ్గరికి వచ్చేసరికి నా స్పర్శకి 'వి' అందలేదు. 'బెబ్బుతింటూ' తలెత్తి చూద్దును. అప్పుడే భారతి పాట ముగించింది. దాంతో నా స్పర్శ కీ, చూపుకి కూడా భారతే అందింది.

మైకులో రెండో పోటీదారుగా రేవతిని పిలుస్తున్నారు. పోటీ ఇప్పుడు రక్తి కడు తుంది అనుకుంటున్నారందరూ. కానిఎంతకీ రాలేదు రేవతి. ఏమయ్యిం దేమయ్యిం దేమ య్యిందని అంతా ఆందోళన పడుతూ ఎంక్వయిరీ చేస్తూంటే...జ్వరంట జ్వరంట జ్వరంట, అంచేతనే రాలేదంట అన్న జవా బొచ్చింది.

బలంగా జరగవలసిన పోటీ చప్పగా ముగిసి భారతే నెగ్గింది. ఒకరకంగా నేనూ నెగ్గేననుకున్నాను.

కాని అంతవరకూ మనసులో కనీ కని పించని అజ్ఞాతవ్యక్తి మెదులుతూ ఉండేది. రేవతినే ఆ బొమ్మలో చూసుకున్నానంత వరకూ. కాని ఈరోజు డెస్కుమీద నా పేరుతో భారతి కన్పించడంతో మనసులో ఎక్కడో ఏ మూలనో చిన్నగా బయల్దేరిన అసంతృప్తి రక్తంతోపాటు క్రమ క్రమంగా శరీరమంతటా వ్యాపించింది. దాంతో మరక్కడ ఉండలేక లేచొచ్చేసేను.


డా॥ కె. వి. కె. రావ్. B.A సెక్స్ స్పెషలిస్ట్



ఆయుర్వేద విద్వాన్— వైద్యాచార్య
స్త్రీపురుషులకు నరముల బల
హీనత, అంగము చిన్నదగుట,
శీఘ్రస్ఖలనము, శుక్లనష్టము
సంబంధ రోగములకు, మానసిక
వ్యాధులకు శాస్త్రీయ చికిత్స,
పోస్టు ద్వారా కూడా చికిత్సగలదు.
రాఘవ క్లినిక్,
బి.బి. రోడ్, తెనాలి, ఫోన్ : 700.

## స్వయం ఉపాధి

ఫోటోగ్రఫీ మరియు స్క్రీన్ ప్రింటింగు పనులను పోస్టుద్వారా నేర్చుకొని సులభముగా పనిచేసి సంపాదించవచ్చును. అన్ని రహస్య ములు ఇంగ్లీషు, హిందీ మరియు తమిళ భాషలలో నేర్పబడును. ప్రాస్పెక్టసుకొరకు వ్రాయండి :

**KALAIMATHI NILAYAM**
**Nanjai Thalaiyur - 639204**
**TAMILNADU**

**WHEN NATURE FAILS**

New మరింతఎత్తు, పొడుగు కాగలరు
H Super 2మంది 8అం. వరకు పొంది
eight (For Super Heightness)
మాయాపొడుగు పెంచడమునకు ప్రపంచ ప్రఖ్యాతి పొందిన మా హైటెక్స్ HYTEX ఉపయోగించి వాడండి. వయోపరిమితిలేదు. స్త్రీ, పురుషులు కూడా వుపయోగించవచ్చు. HYTEX is a great name and meant for popular people. 1 Phail (20 T A B S.) Rs. 7.50 advance By M.O. 3 Phails(60 Tabs) Rs. 15/- money order by advance.
**M/S. VICTORIA COMMERCIAL COY,**
**Beat No. 1, Ambala Cantt-133001 (N.I.)**
Correspond in English (AMW/11/78)

74 సం.గా అఖండ ఖ్యాతిగాంచిన

**నారసింహాలేహ్యం**

రిజిస్టర్డు ట్రేడ్‌మార్కు.
అన్ని రకములైన (ముఖ్యముగా పురుషుల) బలహీనతలను పోగొట్టి రక్త వృద్ధిని, పుష్టిని కలిగించు వాజీకరము.
1 డబ్బా రు. 7—25 పోస్టేజి ప్రత్యేకము.

పి. సి. ఎ. అండ్ కో.,
పెదదేవి 523273 [ప్రకాశం జిల్లా]

క్యాటలాగు ఉచితము. కోరినవారికి ఏజన్సీలు ఇవ్వబడును.